




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 5 జూలై 2025


## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది

**: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

సిగాచి పరిశ్రమను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి... శాఖల అధికారులతో సమీక్ష నిర్వహణ.





మిగతా 5లో

## రోడ్ల మరమ్మతుకు రూ.50 కోట్లు

**: ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



మిగతా 4లో

## తూప్రాన్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు తనిఖీ

- సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది





- తూప్రాన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 8లో

## ఓటర్ జాబితాను పొందుపరచడంలో బిఎల్ఓల పాత్ర కీలకం

**- అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హామీద్**



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:ఓటర్ జాబితాను పొందుపరచడంలో బి ఎల్ ఓ ల పాత్ర కీలకమని అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల బూత్ అధికారుల జాతీయ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాను పొందుపరచడంలో బిఎల్ ఓ లు ఓటర్ల వివరాలను సేకరించేటప్పుడు ఓటర్ పేరు, లింగం, వయస్సు, తండ్రి పేరు, ఇంటి చిరునామా తదితర వివరాలను జాగ్రత్తగా సేకరించి నమోదు చేయాలన్నారు. ఓటర్ జాబితాలో సవరణకు మార్పు, చేర్పుల వివరాలను జాగ్రత్తగా సేకరించి పొందుపరచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీ అధికారులు చెప్పే అంశాలను పూర్తిగా అర్థం చేసుకోవాలని బిఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట తాసిల్దార్ మాధవి, మాస్టర్ ట్రైనీలు, మండలంలోని బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి పరిశ్రమ మృతులకు నివాళి

**: కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్యాండిల్ ర్యాలీ**

జిన్నారం మేజర్ న్యూస్:ఇటీవల పాషా మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ప్రమాదంలో మృతి చెందిన 39 మంది కార్మికుల ఆత్మ శాంతించాలని కోరుతూ బొల్లారంలో మున్సిపల్ శాఖ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీ పాత కార్యాలయం నుంచి హనుమాన్ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... మృతుల కుటుంబాలకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ మృతులకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, టీ మేఘన రవీందర్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.



## రోశయ్య జయంతి సందర్భంగా తహసిల్దార్ నివాళి



కొండాపూర్ మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్గా సేవలందించిన కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని స్థానిక తహసిల్దార్ అశోక్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ
– "రోశయ్య గారు పరిపాలనా పరిజ్ఞానానికి, ప్రజాప్రేమకు ప్రతీక. ఆయన ఆర్థిక శాఖా మంత్రిగా ఎన్నో బడ్జెట్లు ప్రవేశపెట్టిన అనుభవజ్ఞులు. ఆయన జీవితం ప్రజాసేవకు అంకితంగా నిలిచింది. ముఖ్యమంత్రి, గవర్నర్ హోదాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు ఆదర్శప్రాయంగా నిలిచాయి. కొత్త తరానికి రోశయ్య ఆలోచనాశైలి ప్రేరణగా నిలవాలి" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ వినయ్. ఆర్ఐ రాజు రెవెన్యూ సిబ్బంది, పాల్గొని నివాళులు అర్పించారు.

# మద్దూర్ లో రైతులకు కంది విత్తనాల పంపిణీ



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా మండలానికి కేటాయించిన నాలుగు క్వింటాల కంది పంట విత్తనాలను శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంట సాగు విస్తీర్ణం పెంపుదల కోసం ప్రభుత్వం ఈ పథకం ద్వారా రైతులకు చేయూతగా నిలిచి ఎల్ ఆర్ జి 176 కందిరకం 100% రాయితీపై పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కంది పంట సాగు విషయం లో మెలకువలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, కల్పన, అనూష, రైతులు ఊట్ల శ్రీధర్ రెడ్డి, కోడూరి సిద్దిక్, యాదగిరి,కనకచారి తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్.... తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డు కొమురయ్య అని మాజీ సర్పంచ్ ఐలం శివ అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కందూరి ఐలయ్య హాజరయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు.దొడ్డి కొమరయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డమైన రవీందర్,మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య,ప్యాక్స్ డైరెక్టర్ నరసింహ చారి,కొల ఉ



పేందర్,కొంతం కరుణాకర్,తాడూరి రమేష్,బక్కని యాదగిరి,భూరమైన మల్లేశం,భూమయ్య,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన మాల చంద్రయ్య గత కొన్ని రోజులు గా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివయ్య గౌడ్, గ్రామాల చెందిన రామ్ లక్ష్మణ్ సప్లయర్ రాము శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి రాజు, బండి శ్రీకాంత్ గౌడ్, సిరిమల్లె శేఖర్, పాకాల ప్రవీణ్, సిరిమల్లె నరేష్, సిరిమల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్బీ స్టేడియానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



రామాయంపేట మేజర్ న్యూస్ : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే బహిరంగ సభకు నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఎల్బీ స్టేడియంలో జరగబోయే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లు హాజరవుతున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,బాజా రమేష్, వై వెంకటేషం,బోమ్మన మల్లేశం, కాకి రాజయ్య, బిక్షపతి,మెట్టు వెంకట్,ఎల్లా గౌడ్,శ్రీనివాస్, భరణి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బ్యాటరీల చోరీ



మద్దూరు మేజర్ న్యూస్ : వ్యవసాయ బావుల వద్ద గల ఓ రెండు ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీకి గురైన సంఘటన గురువారం రాత్రి మద్దూరు మండలంలోని నర్సాయపల్లిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చల్ల హనుమంత రెడ్డి, చల్ల మల్లారెడ్డి అనే ఇరువురు రైతులు రోజు మాదిరిగానే వ్యవసాయ పనులు ముగించుకుని ట్రాక్టర్లను వ్యవసాయ బావుల వద్ద ఉంచి ఇంటికి వచ్చారు. మరుసటి రోజు అయిన శుక్రవారం ఉదయం వ్యవసాయ బావులు వద్దకెళ్లి ట్రాక్టర్లను చూడగా బ్యాటరీలు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీంతో బాధిత రైతులు మద్దూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ట్రాక్టర్ బ్యాటరీలు చోరీకి గురయ్యాయని, దొంగలను పట్టుకోవడంలో పోలీసులు విఫలమవుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫారెస్ట్ మరియు రెవెన్యూ భూముల వివాదాలపై ఆర్.డి.ఓ సమావేశం

**: తూప్రాన్ ఆర్డిఓ జై చంద్రారెడ్డి**



తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం లో ఫారెస్ట్ మరియు రెవెన్యూ భూముల వివాదాలపై ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆర్.డి. ఓ జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ...
ఫారెస్ట్ రెవెన్యూ మధ్య ఉన్న వివాదాస్పద భూములను వెంటనే హద్దులు నిర్ణయించి పరిష్కరించాలని తెలిపారు. అవసరమయితే జాయింట్ సర్వే నిర్వహించి వివాదం లేని భూములుగా చేయాలని తెలిపారు.
మండల తహసీల్దార్ లతో మాట్లాడుతూ ప్రతి సర్వే నంబర్ లను పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. ఈ సమావేశం లో తూప్రాన్ డివిజన్ లో ఉన్న మండల తహసీల్దార్ లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ప్రేమ్ కుమార్, మండల సర్వేయర్లు, మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లు హాజరయ్యారు.

## మెదక్ కోర్టు పిపి గా వెంకటేష్ నియామకం



రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కోర్టు ప్రాసిక్యూటర్ గా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన తాడెం వెంకటేష్,ను ప్రభుత్వం నియమించింది.గత కొద్ది రోజులుగా మెదక్ కోర్టులో అడ్వకేట్ విధుల్లో కొనసాగిన ఆయన కు పబ్లిక్ పాసిక్యూటర్ గా నియమించినందుకు ప్రభుత్వానికి తోటి లాయర్లు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మెదక్ కోర్టు పీపీగా నియమితులైనందుకు తోటి స్నేహితులందరూ కలిసి గ్రామంలో మిఠాయిలు పంచి టపాకాయలు పేల్చి ఆనందం వ్యక్తం చేస్తూ స్నేహితునికి శుభాకాంక్షలు తెలిపారు.

## నాచారం ఆలయ చైర్మన్ గా రవీందర్ గుప్తా

తూప్రాన్ మేజర్ న్యూస్ : నాచారం గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా తూప్రాన్ కు చెందిన రవీందర్ గుప్తను గురువారం దేవాలయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ ఉత్తర్వులు జారీ చేశారు, ఈ పదవి కాలం ఏడాది పాటు కొనసాగుతుందని 14 మంది డైరెక్టర్లను నియమించారు, తూప్రాన్ కు 1, వర్గల్ కు 1, పోతురాజు పల్లి కి 1, అంతగిరి పల్లె 1, వేలూరు కు 2, గజ్వేల్ కు 2. జగదాపూర్ 2 ములుగు 2 డైరెక్టర్ పోస్టులు కేటాయించారు.
ఈ సందర్భంగా నూతనంగా లిఆలయ కమిటీ చైర్మన్ గా రవీందర్ గుప్తామాట్లాడుతూలి నాకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ, నాపై నమ్మకంతోని దేవునికి సేవ చేసే కార్యక్రమం దక్కిందని ఆలయానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు,

## తిప్పారం పాఠశాలలో గోరింటాకు సంబురాలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గోరింటాకు పెట్టుకున్నారు. గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. పండగ వాతావరణం లో గోరింటాకు సందడి చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మమత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు జి.రామకృష్ణారెడ్డి,ఎస్.మాధురి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్ర తొలి విప్లవ వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : తెలంగాణ సాయుధ రైతు పోరాట వీరుడు, తొలి అమ-రుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం వారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించినా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ



లక్ష్మీబాయి రవీందర్ నాయక్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ మాజీ సర్పంచ్ రాజు నాయక్, పోచయ్య, సంతోష్ కురుమ, నర్సింలు మల్లేష్, శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్... గ్రామస్థాయి నేతలతో ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ ఎల్బి స్టేడియంలొ శుక్రవారం గ్రామ స్థాయి నేతలతో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ మరియు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపు మేరకు నారాయణఖేడ్ నిజాంపేట్ మండల్ అధ్యక్షుడు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం భారీగా బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆత్మీయ సమ్మేళనం ఈ సభలో పాల్గొని నేరుగా అధ్యక్షులతో మాట్లాడాలని ఏఐసీసీ అధ్యక్షులు, మల్లికార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు సభను విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాధా కిషన్ ప్రవీణ్ గౌడ్, సంగయ్య ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ ఎంపిటిసి కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కంది పంట చిరు సంచుల పంపిణీ

రామాయంపేట మేజర్ న్యూస్ : కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జాతీయ ఆహార భద్రతా పథకం కింద కంది పంటకు సంబంధించిన చిరు సంచుల పంపిణీ కార్యక్రమం స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది ముఖ్యంగా వరి పంటకు ప్రత్యామ్నాయంగా పప్పు జాతి పంటలను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకే రకమైన పంట ఒకే నెలలో నిరంతరాయంగా వేయడం ద్వారా ఆ పంటకు సంబంధించిన కలుపు తెగుళ్లు చీడపీడలు ఎక్కువ సోకే అవకాశం ఉంది వీటిని నివారించడానికి రైతులకు కలుపు మందులు, పురుగుమందులు, తెగుళ్ల మందులపైన అధిక పెట్టుబడి పెట్టి నష్టపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో నేల సంరక్షణ ,రైతుల యొక్క ఆర్థిక అవసరాల దృష్ట్యా పర్యావరణ పరిరక్షణ మరియు మార్కెట్లో పండించిన పంటకు అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ పప్పు జాతి పంటలను వ్యవసాయ శాఖ ప్రోత్సహిస్తుందని పంట మార్పిడి వల్ల నేల స్వభావం మారి పంటలు దిగుబడి పెరిగే అవకాశం ఉంది ముఖ్యంగా ఈ పప్పు జాతి పంటలు గాలిలోని నత్రజని స్వీకరించి వేరు బుడిపెల ద్వారా నేలలో స్థిరీకరించడం ద్వారా నేలకు అదనపు పోషకాలు అందే అవకాశం తో పాటుగా రసాయన ఎరువుల వాడకం కొంతమేరకు తగ్గే అవకాశం ఉంది వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని రైతులకు ఉచితంగా కంది పంట ఎల్ ఆర్ జి 52 రకం సర్టిఫైడ్ విత్తనాలను చిరు సంచుల రూపంలో



నాలుగు కేజీల చొప్పున అందజేయడం జరుగుతుందని కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డ్ వివరాలను స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారికి గాని లేదా వ్యవసాయ శాఖ కార్యాలయంలో గాని అందజేయాల్సి ఉంటుంది పంట వేసిన తర్వాత పంట యొక్క స్వభావము ఆరోగ్య పరిస్థితి చీడపీడల ఉధృతి మరియు పంటల దిగుబడి పై ఎప్పటికప్పుడు వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాల్సి ఉంటుందని వేసిన పంటను వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం క్షేత్రాలను పర్యటిస్తూ దీనికి సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులకు పంపించాల్సి ఉంటుంది కాబట్టి కావలసిన రైతులు సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయికృష్ణతోపాటుగా రైతులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన ఎంపీడీవో సంగ్రామ్



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ ఎంపీడీవో కార్యాలయం మరియు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం శుక్రవారం చేపట్టిన ఎంపీడీవో సంగ్రామ్ ఈ సందర్భంగా ఎంపీడీవో సంగ్రామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ఏఎన్ఎం నర్స్ స్టాఫ్ బృందం మరియు పంచాయతీ సెక్రెటరీ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ సాయుధ పోరాట తొలి కురుమ ఉద్యమ కారుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా వెంకటాపూర్ గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆయన త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించిన కురుమ సంఘం అధ్యక్షులు ఎక్స్ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో సంగం సభ్యులు టి.మల్లయ్య, టి.రాజు, ఓ మల్లేశం, జి.పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డు అభివృద్ధికి ఎల్లవేళల ముందు ఉంటా – మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట లోని 16వ వార్డులో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ బోరు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వార్డులోని ప్రజల దాహార్తిని తీర్చడానికి జనరల్ ఫండ్ ద్వారా 1లక్ష 60 వేల రూపాయలతో బోరు పన్నులను ప్రారంభించడం జరిగిందన్నారు. తమ వార్డులోని ప్రజలకు ఈ బోరు వేయడం ద్వారా నీటి సమస్యను కొంతమేరకు తీర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, ప్రకాష్, ఇంద్రమోహన్ గౌడ్, ఆకుల శివ, నాయకులు కొత్త గొల్ల కృష్ణ, పిల్లిగుండ్ల వీరేశం, ముబీన్, నసీర్, నాగుల విజయకుమార్, బరాడి శివ, శమీ, కిరణ్, కాజా తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ





కల్హేర్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామానికి చెందిన మోగులూరి కుమార్ మరియు ఎర్ర సాయిలు ఈమధ్య మరణించిన విషయం తెలుసుకుని శుక్రవారం వారి స్వగృహానికి వెళ్ళి వారి కుమారులకు సోదరులను మరియు వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి మీకు అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ రాంసింగ్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ దాడే పండరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాంరెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ ఉప్పరి సాయిలుసాగర్ ఖానాపూర్ గ్రామ బిఆర్ఎస్ యువనాయకుడు ప్రశాంత్ సాగర్, నారాయణ పెండ రాములు జార్జి మ్యాతరి విఠల్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్ల మరమ్మతుకు రూ.50 కోట్లు
## : ఎమ్మెల్యే సంజీవరెడ్డి




నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని పంచాయతీరాజ్ రోడ్ల భవనాల శాఖకు సంబంధించిన పలు రోడ్లకు మారమ్మతులు తారు రెన్యువల్ పనుల కోసం 50 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి వెల్లడించారు క్యాంపు కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఖేడ్- నాగలిగిద్ద కరస్ గుత్తి- రాయపల్లి మాసన్ పల్లి - కల్హేర్ రోడ్ల మారమ్మత్తులకు 50 లక్షల చొప్పున మంజూర కాగా పది రోజుల్లో పనులు ప్రారంభం కానున్నాయన్నారు నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మంగళ్ పెట్ భవాని మందిరం నుంచి శివాజీ చౌక్ వరకు సిసి రోడ్డు రోడ్డు పక్కన విశాల మైన మురుగుకాల్వల నిర్మాణం కోసం రూ.15 కోట్లు మంజూరయ్యాయాన్నారు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు తండాలకు రోడ్ల కోసం రూ.25 కోట్లు మంజూర కాగా అందులో టి లింగంపల్లి నుంచి బోరంచ మీదగా బెల్లాపూర్ లోని జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ రెండు వరుసల రోడ్డుతో పాటు నారాయణఖేడ్ నుంచి పంచగామ రానాపూర్ల మీదగా తుంనుర్ వరకు తారు రోడ్డు ఉందని తెలిపారు రోడ్లు లేని 12 తండాలకు తారు రోడ్ల కోసం ఎస్టిఎస్టిఎఫ్ కింద రూ.12.50 కోట్లతో ప్రతిపాదనలు పంపామని వివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజీ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాయకులు రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మెదక్ మెడికల్ కళాశాల బీఆర్ఎస్ ఘనతే

- 100 సీట్ల మెదక్ మెడికల్ కాలేజ్ నుండి 50 సీట్లు కొడంగల్ తరలించింది నిజం కాదా..?
- పాత పనులకు కొబ్బరికాయలు కొడుతున్న ఎమ్మెల్యే రోహిత్
- కాంగ్రెస్ పాలనలో గ్రామాలన్నీ చెత్తకుప్పలుగా మారాయి
- రామాయంపేటకు కొత్త నిధులు ఏమి తెచ్చారో చెప్పాలి..?

## : మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి విమర్శలు



రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ పట్టణానికి మెడికల్ కళాశాలను తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పాత పనులకు కొబ్బరికాయలు కొడుతూ గొప్పలు చెప్పుకుంటుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మెదక్ జిల్లా రామాయంపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగారు. రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో కేటాయించిన నిధులకే మళ్ళీ కొబ్బరికాయలు కొడుతున్నారని పద్మా దేవేందర్ రెడ్డి ఆరోపించారు. దమ్ముంటే కొత్త నిధులు తీసుకురావాలని ఎమ్మెల్యే రోహిత్ రావుకు ఆమె సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలన "కొత్త సీసాలో పాత సారా" లాగా మారిందని విమర్శిస్తూ, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రతిపక్షాలపై కేసులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు.

**మెడికల్ కళాశాల సీట్లు, డబుల్ బెడ్‌రూమ్‌లపై నిలదీత**

మెదక్ జిల్లాకు వంద సీట్లతో బీఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల కేటాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 50 సీట్లను కొడంగల్‌కు తరలించిందని పద్మా దేవేందర్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వలేదంటూ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. తమ ప్రభుత్వం వందలాది నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించామని, అవసరం అనుకుంటే ఈ విషయంపై బహిరంగ చర్చకు సిద్ధమని ఆమె స్పష్టం చేశారు.

**అభివృద్ధి నిధులు, ప్రోటోకాల్‌పై ప్రశ్నలు**

రామాయంపేట డివిజన్‌ను తాము తీసుకువస్తే, ప్రభుత్వం మారిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ దాన్ని గాలికి వదిలేసిందని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. రామాయంపేటకు డిగ్రీ కళాశాల తెచ్చింది తానేనని ఆమె గుర్తు చేశారు. మెదక్ పర్యటనలో కేసీఆర్ మున్సిపాలిటీకి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా, మెదక్ రూ.50 కోట్లు, రామాయంపేటకు రూ. 20 కోట్లు కేటాయిస్తే, వాటిని తీసుకువచ్చే దమ్ము ప్రస్తుత ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించడం లేదని, కనీసం ఎస్కార్ట్‌లు కూడా ఇవ్వడం లేదని ఆమె విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యేకు మాత్రం ప్రోటోకాల్ విరుద్ధంగా, రెండు పోలీసు వాహనాలు ఎస్కార్ట్ గా వస్తున్నాయి విమర్శించారు. ప్రభుత్వంలో గ్రామాలన్నీ చెత్తకుప్పలుగా మారాయని ఆమె ఎద్దేవా చేశారు. గ్రామాలలో పారిశుధ్యం లోపించడం వల్ల, ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రశ్నించే ప్రతి పక్షాలపై అక్రమ కేసులు పెట్టి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సాధింపు చర్యలు మానుకొని మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్



గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం,
టిఆర్ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షుడు రాగి ఉమా మహేశ్వర్, మాజీ సర్పంచులు సుభాష్ రాథోడ్, మైలారం షాములు, ఎంపీపీ మాజీ అధ్యక్షురాలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, పోచమ్మల ఐలయ్య, మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ఎస్కే అహ్మద్, పార్టీ నాయకులు చంద్రపు కొండల రెడ్డి, చింతల రాములు, శ్రీనివాస్, హస్నుద్దీన్, భూమా మల్లేశం, కాట్రాలకు చెందిన కొత్త రాజేందర్ గుప్తా, బిక్షపతి తదితరు లు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలు

మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలను గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఇరుమల్ల ప్రశాంత్ మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి కోసం దన్నే వాడికి భూమి కావాలని సాగిన పోరాటంలో దొరలకు ఎదురొడ్డి పోరాడిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. నాడు సాగిన పోరాటంలో దొరల తుపాకీ గుండ్లకు బలైన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు.



తన మరణంతో తెలంగాణ సంస్థాన మొత్తం అగ్ని కనికల రగిలిందని దాంతో తెలంగాణ విముక్తి జరిగిందన్నారు. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో అనేక ఉద్యమాలు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, నరసింహులు, మల్లేశం, మహేందర్, రమేష్, రాజు, పరుశరాములు, సతీష్, నర్సింలు, ఐలయ్య, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సభకు
## మండల స్థాయి నుండి నేతల హాజరు





కొండాపూర్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తల ముఖాముఖి సమావేశం భారీ జనసంద్రంగా మారింది. గ్రామ, వార్డు స్థాయిలో పార్టీ నిర్మాణం, బూత్ స్థాయి బలపరిచే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మండల స్థాయిలోని కాంగ్రెస్ నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మండల కేంద్రం నుండి ప్రత్యేక వాహనాల ద్వారా కార్యకర్తలు ఎల్బీ స్టేడియానికి తరలివచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలంటూ మల్లికార్జున ఖర్గే పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు పీసీసీ అధ్యక్షుడు, కేబినెట్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలతో కూడిన సన్నాహకంగా కొనసాగేలా సాగింది. మండల స్థాయి నాయకులు పార్టీ పట్ల తమ నిబద్ధతను వ్యక్తపరిచారు. గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తమదేనని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు ప్రభు. ప్రధాన కార్యదర్శి నరసింహులు. వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్. మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్. సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి. నరసింహారెడ్డి. అనిల్. సునీల్. గురు రాజ్. కిషన్ నాయక్. నర్సింలు. మల్లారెడ్డి. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
## ఎంపీడీవో రాజిరెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో రాజిరెడ్డి పర్యటించి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి శుక్రవారం ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అలాగే ప్రతి వారం నీటి తొట్టిలను శుభ్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మమత, అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది

## : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

### సిగాచి పరిశ్రమను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి...శాఖల అధికారులతో సమీక్ష నిర్వహణ.




సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి....సిగాచి పరిశ్రమంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.శుక్రవారం ఆయన పటాన్చెరువు మండలం, పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను సందర్శించారు. స్పెషల్ సెక్రటరీ రెవెన్యూ %డ% డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ,అరవింద్ కుమార్ , పరిశ్రమలు, కార్మిక శాఖ , స్పెషల్ సెక్రటరీ



దాన కిషోర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్,అగ్నిమాపక శాఖ అధికారుల తో పరిశ్రమలో అగ్నిమాపక శాఖ, పొల్యూషన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది, పరిశ్రమల శాఖ సిబ్బంది,కంపెనీ ప్రతినిధులు ,పోలీసులు ,రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష జరిపారు.ప్రమాదానికి దారితీసిన కారణాలు, పరిశ్రమల భద్రతా ప్రమాణాలు, సేఫ్టీ మెకానిజం నిర్వహణపై సంబంధిత శాఖలతో ఆయన సమీక్షించారు. పరిశ్రమలో రియాక్టర్లు, డ్రైయర్లు, ఫైర్ ఫైట్ సిస్టం, ఉద్యోగుల రక్షణ మార్గాలు, ఇతర భద్రతా అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ... ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్య సేవలందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై పూర్తి స్థాయిలో చర్యలు చేపడతామన్నారు.ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వివరాలు మృతుల వివరాలు మృతుల ఐడెంటిఫికేషన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యుల కోసం ఐలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సందర్శించారు. బాధిత కుటుంబ



సభ్యులతోమాట్లాడారు.ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా త్వరలో మృతుల కుటుంబాలకు క్షతగాత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సహాయ చర్యలు మరింత సమర్థవంతంగా



సాగేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలు



కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని దొడ్డి కొమురయ్య చౌరస్తా కురుమవాడలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు.దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకల్లో భాగంగా మండల కురుమ సంఘం అధ్యక్షులు కోనే శేఖర్ కురుమ మాట్లాడుతూ ఆనాడు దొడ్డి కొమురయ్య నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వెట్టిచాకిరి విముక్తి కోసం రైతుల హక్కుల కోసం పోరాడుతూ విసునూరు గడీలను నేల కూల్చిన ఉద్యమ వీరుడు నైజాం తూటాలకు నేలరాలిన తెలంగాణ తొలి అమ–రుడు దొడ్డి కొమురయ్యజూలై 4 తేదీ 1946 సంవత్సరంలో వీరమరణం పొందారు ఆయన పోరాట స్ఫూర్తిని ఆశయంగా తీసుకోవాలని ఆయన సేవలను కొనియాడారు.మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహం నిర్మాణం కోసం కృషి చేసిన మంత్రి కి సహకరించిన దాతలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ రోజు ఆయన 79 వ వర్ధంతి పురస్కరించుకొని పార్టీలకు కులాలకు అతీతంగా విచ్చేసిన రాష్ట్ర మండల నాయకులకు ఆయన వివిధ పార్టీల రాజకీయ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వెంకటేశం,మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మయ్య,మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్లన్న దేవస్థానం చైర్మన్ చుక్క అశోక్ కురుమ,మాజీ ఉపసర్పంచ్ యాద అశోక్ ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా నాయకులు ముంజ గోపి,మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్,బీసీ నాయకులు గోవింద్ సురేష్,వలస సుభాష్,మండల కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కూకట్ల శ్రీశైలం,కోశాధికారి మీస కొమురయ్య,డైరెక్టర్లు దయ్యాల రాజయ్య,సిగిరి స్వరూప రాజమల్లు,గుడ్ల లక్ష్మ సమ్మయ్య,భూమల కనకయ్య,ఈరుమల్ల బాలయ్య,వివిధ గ్రామాలకు కురుమ సంఘం నాయకులు సూరు సత్తయ్య,బైరి మోహన్ వట్టి నరసయ్య,సూరు రాజు,ఎగుర్ల ఐలయ్య,గుడ్ల సమ్మయ్య,కనకయ్య,బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు మరువలేనివి

## : సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట:మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించిన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ హైమావతి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి రోశయ్య ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా,రాష్ట్ర ముఖ్యమంత్రిగా అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్,డి ఆర్ ఓ నాగ రాజమ్మ,డి డబ్ల్యు ఓ లక్ష్మి కాంత్ రెడ్డి,ప్రముఖ జర్నలిస్ట్,తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు సింగోజు మురలీకృష్ణ ఆచార్యులు.కలెక్టరేట్ ఏ ఓ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే మంచి భవిష్యత్తు..

## డెంటల్ వైద్యులు శ్రీనివాస్



మేజర్ న్యూస్, నంగునూరు: – క్రమశిక్షణతో చదివితే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సిద్దిపేట చెందిన ప్రముఖ శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం నంగునూరు మండలం గట్ల మల్లాల హైస్కూల్లో కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని రకాల వసతులు ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి విద్యార్థి చదువులోనే కాకుండా సామాజికంగా , ఆర్థికంగా, వ్యాయామపరంగా అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ సందర్భంగా 2024 25 సంవత్సరంలో 10వ తరగతి లో 450 మార్కులపై సాధించిన విద్యార్థులను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం జి రమేశ్,. ఉపాధ్యాయులు అశోక్, బాబు, లింగం, విజయ్ కుమార్, రామస్వామి, అశోక్, రజనీకాంత్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# పాశం మైలారం ఘటనపై రాష్ట్ర మంత్రికి

## అంబేద్కర్ యువజన సంఘం వినతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : పటాన్చెరు మండలం పాశం మైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో కార్మికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందిస్తూ శుక్రవారం రాష్ట్ర కార్మిక, ఉపాధి, మైనింగ్, జియాలజీ శాఖ మరియు సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ను వారి హైదరాబాద్ నివాసంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గా ప్రసాద్ మరియు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతురాజు పవన్ కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిశ్రమలో జరిగిన పేలుళ్ల కారణంగా మరణించిన కార్మికుల కుటుంబాలకు తక్షణమే ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.1 కోటి ఎక్స్ గ్రేషియా అందించాలని, ప్రమాదానికి కారణమైన పరిశ్రమ యజమాన్యంపై, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గాయపడిన వారికీ తగిన వైద్య సేవలు, ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించాలన్నారు. ఈ వినతి పత్రాన్ని స్వీకరించిన మంత్రి , ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందిస్తున్నదని, బాధితులకు పరిహారం త్వరలోనే అందుతుందని హామీ ఇచ్చారు. విచారణ ప్రక్రియ కొనసాగుతుందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# రాజిరెడ్డి ఆధ్వర్యంలోఆత్మీయ సమ్మేళన సభకు

## తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ పరిరక్షణ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన సభకు నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ మండల నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులు నర్సాపూర్ క్యాంప్ కార్యాలయం చేరుకోగా ఇన్చార్జి ఆవుల రాజు రెడ్డి జెండా ఊపగా భారీ ర్యాలీగా సభకు తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సభ ముఖ్య ఉద్దేశం కాగా ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా జాతీయ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరు అవుతున్నారని అన్నారు ఈ సమ్మేళన సభ లో గ్రామ మండల నియోజకవర్గ జిల్లా స్థాయి నాయకులతో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖాముఖిగా మాట్లాడుతూ స్థానిక సమస్యలను కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ సమ్మేళన సభకు నియోజకవర్గము నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళుతున్నట్లు రాజిరెడ్డి తెలిపారు ఈ సమ్మేళన సభలో ఎన్నో ముఖ్య అంశాలు చర్చకు వచ్చి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రం లో మరెన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలయ్యేదుకు



ఈ సభ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో శివంపేట్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మన్ మాచునూరి రాజు యాదవ్ మాజీ ఎంపీటీసీ మేఘమాల కిషన్ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేశం నాయకులు సుధీర్ గౌడ్ మన్నే భీమ్ రామా గౌడ్ విజయ్ యాదవ్ ఉదయ్ కుమార్ అశోక్ గౌడ్ రిజ్వాన్ దాడిగా నరేష్ మణిదీప్ కుమ్మరి సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు

## : మద్యానికి బానిసైన కొడుకును హతమార్చిన తండ్రి : అల్లాదుర్గం సి ఐ రేణుక రెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి తర్వాత జరిగిన హత్య కేసును పోలీసులు చేదించారు.. శుక్రవారం పెద్ద శంకరంపేటలోని పోలీస్ స్టేషన్ లో హత్య కేసుకు సంబంధించిన వివరాలను అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి వివరించారు.. పేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన తోట సుధాకర్ ప్రతిరోజు మద్యం సేవించి తన తండ్రి నర్సింలు తో గొడవ పడే వారన్నారు.. . బుధవారం రాత్రి సైతం సుధాకర్ తండ్రి నర్సింలు తో 30 వేల రూపాయలు ఇవ్వాలని గొడవ పడడంతో పాటు డబ్బులు ఇవ్వకపోతే తెల్లవారేసరికి తండ్రిని చంపుతానని బెదిరించినట్లు వివరించారు.. దీంతో తండ్రి నర్సింలు విసుగుచెంది తన కొడుకుతో ఎప్పటికైనా ప్రాణానికి ఉందని ఇంట్లో ఉన్న రోకలి బండను తీసుకొని పడుకున్న కుమారుడు సుధాకర్ తలపై బలంగా కొట్టినాడు.. అయినప్పటికీ సుధాకర్ తన తండ్రిని తిడుతుంటే బయటకు వెళ్లి పడుకోమని చెప్పగా కుమారుడు సుధాకర్ మాత్రం తండ్రిని ఇష్టం వచ్చినట్లు బూతులతో తిట్టడంతో తండ్రి నర్సింలు అదే రోకలిబండ తీసుకొని సుధాకర్ తలపై రెండు మూడు సార్లు కొట్టడంతో రక్త గాయాలతో సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. తోట సుధాకర్ భార్య రెండు సంవత్సరాల క్రితం మృతి చెందడంతో మద్యానికి బానిస అయినట్లు పేర్కొన్నారు. . మృతి చెందిన సుధాకర్ కు పోలియో వ్యాధితో లేవలేని స్థితిలో ఉన్న 13 సంవత్సరాల కుమారుడు.. మూడు సంవత్సరాల కూతురు ఉ ందన్నారు.. హత్య కేసులో నిందితుడు తోట నర్సింలు ( 68) పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి.. పోలీస్ సిబ్బంది వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సమ్మె



కొండాపూర్ మేజర్ న్యూస్ : కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక,నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగానే ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను క్రౌన్ బీర్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సిఐటియు యూనియన్ సమ్మె వాల్ పోస్టర్ శుక్రవారం విడుదల చేశారు. అనంతరం సిఐటియు యూనియన్ జనరల్ సెక్రటరీ రమేష్ మాట్లాడుతూ..

కార్మి కులు దశాబ్దాల తరబడి పోరాడి కార్మిక హక్కులను ఎలాంటి చర్చ లేకుండానే కేంద్రం నిరంకుశంగా రద్దు చేసిందని అన్నారు. వేతనాల కోడ్ ను 2019లో పార్లమెంట్లో ఆమోదించుకున్న కేంద్రప్రభుత్వం, పారిశ్రామిక వివాదాల కోడ్, సామాజిక భద్రత కోడ్, విధి నిర్వహణలో భద్రత, ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ను 2020 సెప్టెం బర్ లో కనీస చర్చకు అవకాశం ఇవ్వకుండా ఆమో దించుకుందన్నారు. పార్లమెంట్లో ప్రతి పక్ష పార్టీల ఎంపీలు లేబర్ కోడ్లకు కు వ్యతిరేకంగా బాయ్ కాట్
చేసినప్పటికీ బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా నిరం కుశంగా లేబర్ కోడ్ లను ఆమోదించుకొని కార్మికుల హక్కులను కాలరాసిందని విమర్శించారు. 2019లో కరోన మహమ్మారితో దేశ కార్మిక వర్గం ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో దొడ్డి దారిన ఎలా సాధించుకున్న... ఎలాంటి చర్చ లేకుండా నిరంకుశంగా కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు. కేంద్రానికి కనీస బాధ్యత లేకుండా ఇష్టా రీతిలో నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తీసుకొచ్చిందని అన్నారు. కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాల ద్వారా రక్తం చింది ంచి సాధించుకున్న హక్కులను ఆప్రజా స్వామికంగా రద్దు చేసిందని అన్నారు. లేబర్ కోడ్ ల ద్వారా, పోరాడి సాధించుకున్న హక్కులు నిలబె ట్టుకు నేందుకు కార్మికులు సమిష్టిగా చేసే ఏ చర్యనైనా నేరం కిందికి మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో కార్మిక నాయ కులు కార్మిక సమస్యలను లేబర్ డిపార్టుమెంటు దృష్టికి తెచ్చినందుకు తప్పుడు కేసులు పెట్టి వారిని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబ డుదారులకు కార్మికులను బాని సలుగా మార్చేందుకు మాత్రమే లేబర్ కోడ్లను బలవంతంగా కార్మికులపై రుద్దుతున్నారని విమర్శించారు. లేబర్ కోడ్ల రద్దు కు ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మం డల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రౌన్ బీర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జులై 9 దేశవ్యాప్త కార్మిక సమ్మె వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆర్గనైజర్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ ఎర్రోళ్ల రవి, శివయ్య,లక్ష్మణ్, మురారి,సింగ్, కాంట్రాక్టు యూనియన్ జనరల్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి , మాజీ ఆర్గనైజర్ సెక్రెటరీ సుధీర్ రెడ్డి,కొత్తగాడి రవి,విల్సన్, కుమార్ నర్సింలు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - మర్కుక్ ఎస్సై దామోదర్



మార్కుక్ మేజర్ న్యూస్: వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక మండల ఎస్సై దామోదర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు వివిధ పార్టీల మండల నాయకులు స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో మొక్కల సంరక్షణ వాటి పెరుగుదల సమాజంలో మొక్కలు పెంచడంలో మన పాత్ర అనే అంశంపై విద్యార్థులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ ప్రశాంతంగా స్వేచ్ఛ వాయువుల్ని పీల్చుకుంటున్నామంటే దానికి కారణం మన పూర్వీకులు వాళ్ళు విరివిగా చెట్లు నాటి ఇవాళ సమాజంలో స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోవడానికి వాళ్లే కారణం కానీ ప్రస్తుత సమాజంలో వింత పోకడలతో అడవులను చెట్లను నరికివేసి మనకు మనమే ప్రాణవాయువుకు ముప్పు కలిగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనుండి ప్రతి మనిషి తన పుట్టినరోజు పెళ్లి రోజున ఖచ్చితంగా కనీసం ఒక మొక్క నాటాలని ఈ సంప్రదాయం మన చుట్టుపక్కల వారికి కూడా అలవాటు చేయాలని భవిష్యత్తులో సిలిండర్లు కొనుక్కునే పరిస్థితి రావద్దని దానికోసం పంచభూతాలను కాపాడుకోవాలని మనిషి ఎప్పుడు తన పరిధిలో బ్రతకాలని ప్రకృతిని నాశనం చేసే పనులను చేయకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు రామ్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ యువత పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో

### - గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనంకు భారీగా తరలి వెళ్లినా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా గారి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళన సభకు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి బహిరంగ సభకు బయలుదేరిన రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మండల నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని హైదరాబాద్ కు తరలి వెళ్లారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## సత్తా చాటిన బి ఆర్ టి యు యూనియన్

### ఐ ఎన్ టి యు సీ పై ఒక్క ఓటుతో గెలిచిన బి ఆర్ టి యు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ లోని ఐటిసి పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి పై బి ఆర్ టి యు విజయం సాధించింది.శుక్రవారం పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో బి ఆర్ టి యు కి చెందిన నాయకులు సాంబశివరావు ప్రత్యర్థి ఐ ఎన్ టి యు సి అభ్యర్థి చంద్రశేఖర్ పై ఒక్క ఓటుతో విజయం సాధించారు. ఎన్నికల్లో సాంబశివరావుకు 37 ఓట్లు రాగా, చంద్రశేఖర్కు 36 ఓట్లు వచ్చాయి. ఇండిపెండెంట్ అభ్యర్థి అశ్వక్ హుస్సేన్ కు ఒక ఓటు వచ్చింది. సాంబశివరావు విజయంతో కార్మికులు విజయోత్సవ సంబరాలు జరుపుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసమే బి.ఆర్.టి.యు అహర్నిశలు పనిచేస్తుందని ఈ విజయం కార్మికులకు అంకితమన్నారు. కార్యక్రమంలో బి ఆర్ టి యు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# నేతన్న 'భరోసా' అండ

**- జిల్లా సహాయ సంచాలకులు వెంకట్రావు - తెలంగాణ నేతన్న భరోసా పథకం పై అవగాహన సదస్సు**

అందోల్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ చేనేత కార్మికుల కోసం ప్రవేశపెట్టిన తెలంగాణ నేతన్న భరోసా పథకంపై శుక్రవారం జోగిపేట చేనేత, ఉన్ని సహకార సంఘాల కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు వెంకట్రావు మాట్లాడుతూ నేత కార్మికులకు సంవత్సరానికి గాను రూ. 18వేలు, అనుబంధ కార్మికులకు సంవత్సరానికి రూ. 6వేలు చొప్పున నేతన్న భరోసా పథకం ద్వారా సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలను కూడా విడుదల చేసిందన్నారు. తెలంగాణ చేనేత నేతన్న భరోసా పథకం , అనుబంధ కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం అమలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి



, వి. లలిత , జోగిపేట చేనేత సహకార సంఘం అధ్యక్షులు వర్కల అశోక్, ఉన్ని సహకార సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# దగా పడ్డ కళాకారుడా ఈ నెల 13న ఛలో మెదక్

## - ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు మద్దెల నర్సింలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: ఈనెల 13న మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో జరగబోయే పాటల పల్లకిలో 12 గంటల కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కళాకారులు అందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మద్దెల నర్సింలు పిలుపిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో కార్యక్రమ గోడ పత్రికను స్థానిక దగాపడ్డ కళాకారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా నర్సింలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రం కోసం నిస్వార్ధంగా తమ గలాలను విప్పి యావత్ తెలంగాణ ప్రజలను చైతన్య పరచి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన ఉద్యమ కళాకారులు రాష్ట్రం ఏర్పడ్డాక గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారధిలో అర్హులైన ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. కావున ఈ ప్రభుత్వమైనా ఉద్యమ కళాకారులను గుర్తించి తక్షణమే ఉద్యోగాలు ప్రకటించి దగాపడ్డ కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ నెల 13న ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో జరిగే పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్, చక్రాల రఘు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఉద్యమ కళాకారులు అందరూ వస్తున్నారని దగాపడ్డ కళాకారులు అందరూ వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండకాడి గణేష్, ఉద్యమ కళాకారులు కళ ప్రసాద్, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పిన్నింటి దాసు, రాష్ట్ర కార్యదర్శి ఎర్రవల్లి శీనివాస్, గుండెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్మకన్న గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



కొడిపల్లి మేజర్ న్యూస్ : కొడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గుపోసి భూమి పూజా కార్యక్రమం శుక్రవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ ఇంకా అర్హులుగా ఉండి ఎంపిక కాని వారు కూడా గ్రామంలో ఉన్నారని వారికి కూడా త్వరలో తర్వాత విడుతలో తప్పకుండా ఎంపిక చెయ్యాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, గంగాగౌడ్, బాల్ లింగం, మాణిక్య అశోక్, వనమాల రాజు, రవిసాగర్, వడ్ల భూషణం, సాలె రాములు, రెడ్డి వెంకటయ్య, కర్రోల నాగయ్య, కుమ్మరి భాగులు, గూడు , జహంగీర్, అవుసుల మల్లేశం, మాణిక్య వెంకటేశం, వడ్ల బాలయ్య, వీరచారి, వెంకటయ్య, వడ్ల శేకరయ్య యాదగిరి, నాగరాజు, రాజు నాయక్, గోపి, మహేష్, నరేష్, కృష్ణ, ఎల్లయ్య , బన్సిలాల్, శ్రీనివాస్, కాయిత దుర్గయ్య, పోచయ్య, గొల్ల రాజు, జలీల్ లు పాల్గొన్నారు.

# చదువు ఉంటే ఏదైనా సాధించవచ్చు - చదువుకు పేదరికం అడ్డు కానే కాదు




చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించిన హుస్నాబాద్ ప్రొబిషనరీ ఎస్ఐ సమత, హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్ళు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పద్మలత, మరియు ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సమ్మేళనానికి తరలిన జోగిపేట నాయకులు



అందోల్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమానికి శుక్రవారం జోగిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఎల్బి స్టేడియంలో సాయంత్రం నాలుగు గంటలకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ సమ్మేళనం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాలలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, రేఖ ప్రవీణ్, శరత్ బాబు, దుర్గేష్, సత్యం, లక్ష్మణ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, నాయకులు డాకూరి శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, అశోక్, రాజశేఖర్, యాదయ్య, రాములు, రవి, శ్రీనివాస్, అనిల్ రాజ్, కాలేదు, చోటు ఖాన్, నందు, జి షాన్, లక్ష్మణ్, వీరేశం, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జైలును తనిఖీ చేసిన

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆకస్మిక తనిఖీ




కంది మేజర్ న్యూస్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (హైదరాబాద్) ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య సంగారెడ్డి సెంట్రల్ జైలులో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

ఈ తనిఖీ సందర్భంగా జైలు లోపల బెరక్లు, గదులు, వంటగది, బాత్రూంలు సహా మొత్తం జైలు ఆవరణను సవివరంగా పరిశీలించారు. ఖైదీలను వ్యక్తిగతంగా కలుసుకుని, వారికి లభిస్తున్న సదుపాయాలు, భోజన నాణ్యత, ఆరోగ్య పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ఖైదీలతో మాట్లాడుతూ, అవసరమైన వసతులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని జైలు సూపరింటెండెంట్ను ఆదేశించారు. ఇందులో భాగంగా ఖైదీలకు సమయానికి బెయిలు, ములాఖత్ సౌకర్యాలపై సమాచారం తీసుకుని, వారి కేసుల పరిష్కారానికి ఉచిత న్యాయసేవల కోసం న్యాయవాదులను నియమించే అవకాశాల గురించి ఖైదీలకు వివరించారు. భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరీక్షించడమే కాకుండా, వంటశాల, గోదాములు, కూరగాయల నిల్వలు, బియ్యం నిల్వలు మొదలైనవి పరిశీలించారు. అలాగే జైలు పరిధిలోనే నడుస్తున్న "లీగల్ ఎయిడ్ క్లినిక్" ను కూడా సమీక్షించారు.

ఈ తనిఖీలో కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్యతో పాటు జైలు సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతిని పురస్కరించుకుని చేర్యాల పట్టణంలోని శుక్రవారం అంగడి బజార్ వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి చరిత్రలోనే రాక్తక్షరాలతో లిఖించిన అద్భుత సందర్భం అని అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి రజాకారుల తుపాకి తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, అందె బీరయ్య, అందె అశోక్, అందె నాని బాబు, శేవల్ల రాజయ్య, జంగిలి యాదగిరి, చెవిటి లింగం, కామల్ల అనిల్, ఈరి భూమయ్య, పోరండ్ల వెంకటేష్, కత్తుల భాస్కర్ రెడ్డి, గొండ్ల శ్రీనివాస్, పెండ్యాల రాజు, సిద్దిరాం భద్రయ్య, అమరగొండ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన




జిన్నారం మేజర్ న్యూస్:ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రెండు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా విద్యను అభ్యసించే. ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యతోపాటు క్రీడారంగంపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి పాఠశాలలో మైదానాలను ఏర్పాటు చేస్తూ వివిధ క్రీడలకు సంబంధించిన క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై వేలాది రూపాయలు ఖర్చు చేస్తోందని.. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న లక్ష్యంతో చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బాల వికాస్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, నవనీత్ రెడ్డి, రవీందర్, పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తూప్రాన్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు తనిఖీ

- **సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది**
- **తూప్రాన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం దాతరపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ (గర్ల్స్),వెల్దుర్తి మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల పాఠశాలను, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను . శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. పాఠశాల, కళాశాలలోని కిచెన్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లు, డార్మెటరీ, స్టోర్ రూంలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను





పరిశీలించారు. వంట నూనె, పాలు, పండ్లు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయించబడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ.సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రిస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది

- **డిఎన్ఎ రిపోర్టుల ద్వారా గుర్తింపు ప్రక్రియ వేగవంతం.**
- **బాధిత కుటుంబాలకు తాత్కాలిక ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రభుత్వం.**
- **పాశమైలారం పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదఘటన రిస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది.**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... సంఘటనా స్థలంలో ఇప్పటికీ సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. మిస్సయినవారి వివరాలు లభించే వరకు రెస్క్యూటీమ్లు శోధన కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. ప్రస్తుతం ఇంకా 9 మంది ఆచూకీ లభ్యం కాలేదు.వీరి కోసం మృతదేహాల శేషాలు, వ్యక్తిగత వస్తువులు, ఆధారాలు అన్నింటినీ సేకరించి, అవసరమైన డిఎన్ఎ శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. డంపింగ్ చేసిన ప్రాంతంలో ప్రత్యేక బృందాలు శోధన కొనసాగిస్తున్నాయి.ఇప్పటివరకు 39 మంది మృతులను డిక్లయిడ్ చేశారు. ఇందులో 5 మంది గుర్తించని మృతదేహాలకు సంబంధించి రిపోర్టులు వచ్చే వరకు వేచి చూస్తున్నామన్నారు.డిఎన్ఏ టెస్టింగ్ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఫోరోనెక్స్ ల్యాబ్ నుండి వచ్చే డిఎన్ఎ రిపోర్టులు ఆధారంగా మృతుల గుర్తింపు చేపడుతున్నారు. ఇప్పటివరకు 14 మంది మృతుల రిపోర్టుల కోసం నిరీక్షణ కొనసాగుతోంది.బాధిత కుటుంబాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం.పాశమైలారం వద్ద ప్రత్యేకంగా ఒక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇక్కడ 11 మంది మిస్సింగ్ అయిన వ్యక్తుల కుటుంబీకులకు తాత్కాలికంగా వసతిని ఏర్పాటు చేశామన్నారు. వారికి అవసరమైన భద్రత, ఆహారం, ఆరోగ్య సదుపాయాలుఅందిస్తున్నామని అధికారులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాత్కాలిక తక్షణ ఆర్థిక సహాయం మృతి చెందిన కుటుంబాలకు రూ. 1,00,000 చొప్పున, గాయపడ్డ వారికి రూ. 50,000 చొప్పున తాత్కాలిక సహాయం వెంట వెంటనే అందజేస్తున్నామన్నారు మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించిన వెంటనే ఫ్రెజర్ అంబులెన్స్ ఏర్పాటుచేసి, పోలీస్ ఎస్కార్ట్‌తో వారి స్వగ్రామాలకు తరలించడం జరుగుతోంది.

**ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం.**

ప్రస్తుతం 23 మంది క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరికి ప్రభుత్వ సూచనల మేరకు ప్రత్యేక వైద్య సిబ్బంది ఏర్పాటుచేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. మానసికంగా, శారీరకంగా వారికి సహాయపడే విధంగా అవసరమైన కౌన్సెలింగ్ సేవలు అందజేస్తున్నామన్నారు.ప్రమాదానికి గురైన ప్రతి కుటుంబానికి సమాచారం అందించడం జరుగుతోంది. వారు సహాయ కేంద్రానికి వచ్చిన వెంటనే డిఎన్ఎ శాంపిల్స్ సేకరించడం, వారి మృతుల సమాచారం సమర్పించడం జరుగుతోంది. పారదర్శకంగా మొత్తం ప్రక్రియ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.**

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అధికారులు సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్, వైద్య, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఫారెన్సిక్, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. తక్షణ ఆర్థిక సాయం, వైద్య సహాయం, భద్రతా ఏర్పాట్లు, డిఎన్ఎ గుర్తింపు ప్రక్రియ ... అన్నింటిలోనూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.ఈ ప్రమాదం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అన్ని రకాల భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.త్వరితగతిన మిగిలిన మిస్సింగ్ వ్యక్తులను గుర్తించే చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి కలెక్టర్ ఆదేశించారు .

## ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గేను మెదక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే ను కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు శివన్న గారి ఆంజనేయులు గౌడ్ సభ వేదికగా మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ కండువా కప్పి సన్మానించారు.

## ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి



మేజర్ న్యూస్ సంగారెడ్డి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , అజాత శత్రువు , వివాదరహితుడు, ఆర్యవైశ్య భీష్మపితామహుడు గాంధేయవాది, కాంగ్రెస్ సిద్ధాంతమే తన జీవన విధానంగా జీవించిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతిని మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం జిల్లా రెవెన్యూ అధికారి , యువజన సంక్షేమ అధికారి గార్ల ఆధ్వర్యం లో జరిగింది . ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బెజుగం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకోటి దయాకర్ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్ , ప్రధాన కార్యదర్శి నామ భాస్కర్ , కోశాదికారి అమేటి భాస్కర్ , సంగారెడ్డి యువజన సంఘం అధ్యక్షుడు తోపాజి హరీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొణిజేటి రోశయ్య గారి సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ అధినాయకత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి , మంత్రివర్గానికి , దీనికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ తోపాజి అనంతకిషన్ గుప్తా కు సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం ధన్యవాదాలు తెలిపారు .

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన మిత్రబృందం

### మిత్ర బృందం చేత 15వేల రూపాయలు ఆర్థిక సాయం



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్ కొల్చారం గ్రామస్తులతో కలసి మెలసి తిరుగుతూ ఉంటాడు కొల్చారం గ్రామంలో జరిగేటు వంటి వివిధ కార్యక్రమాలకు చురుగ్గా పాల్గొంటాడు శుక్రవారం రోజున ఎర్రోళ్ల శ్రీనివాస్ తల్లి చనిపోవడంతో కొల్చారం లోని మిత్రబృందం శ్రీనివాస్ ని పరామర్శించి అంత్యక్రియలకు మిత్ర బృందం తరపున 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్లూరి నర్సింలు జూలకంటి సంగమేశ్వర్ సారా సుదర్శన్ బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దుర్గాప్రసాద్ గౌడ్ కొల్చారం తాజా మాజీ సర్పంచ్ రాజా మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య శివకుమార్ గౌడ్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ సొసైటీ చైర్మన్ నాగూరి మనోహర్ చిన్న రాములు వనమాల అనిల్ కుమార్ సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.